TELTEL/2023/87917

# జనం వెలుగు

అనునిత్యం అక్షరసత్యం

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 168 | ఆదివారం 08 - 09 - 2024 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6/-

# బిసి నేతకు కీలక పదవి



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీల ముద్దుబిడ్డ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అభినందనలతో మిత్ర బృందం (నిజామాబాద్)

## 38 ఎండ్లుగా పార్టీలో సేవలు అధికారికంగా ప్రకటించిన ఏఐసీసీ




శేఖర్ గౌడ్



డి.ఎల్.యన్.చారి.



తమ్ముళి పాండు



చంద్రశేఖర్

**జనం వెలుగు, నిజామాబాద్:-** పీసీసీ చీఫ్ పదవిపై కొంతకాలంగా నెలకొన్న ఉత్కంఠకు కాంగ్రెస్ తెరదించింది.ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పిసిసి చీఫ్ గా అభిష్టానం ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ 1966 లో జన్మించారు. ఆయన స్వస్థలం బీంగల్ మండలంలోని రహత్ నగర్, నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన ఆయన విద్యార్థి దశ నుంచి రాజకీయాలపై ఉన్న ఆసక్తితో ఎన్ఎస్ యుఐలో చేరారు. 1986లో నిజామాబాద్ జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షునిగా పనిచేశారు.అనంతరం జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమితులయ్యారు.

సుదీర్ఘమైన కాసరత్తు తర్వాత బీసీ (గౌడ్) సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ వైపే అధిష్టానం మొగ్గుచూపింది. ఈ పదవి కోసం పార్టీలోని వివిధ వర్గాలకు చెందిన ముఖ్య లీడర్లు పోటీపడ్డారు. ఎస్సి సామాజిక వర్గం నుంచి సంపత్ కుమార్, అడ్లూరి లక్ష్మణ్,ఎస్టీ నుంచి బలరాం నాయక్, బీసీ నుంచి మహేష్ కుమార్ గౌడ్, మధుయాష్కి గౌడ్ ప్రయత్నాలు చేశారు.

1994లో మొదటిసారి అప్పటి డిచ్పల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు.అనంతరం 2013 -14 వరకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేశారు.2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. తధానంతరం పిసిసి కార్యదర్శిగా నియమితులయ్యారు. 2021 జూన్ నుంచి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నారు. చివరిగా 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేయాలని భావించినా....చివరకు షబ్బీర్ అలీ కి టికెట్ కట్టబెట్టడంతో పార్టీ కోసం

పనిచేశారు. తీరా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో 2024 జనవరి 29న శాసన మండలిలో ఎమ్మెల్యే కోటలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.

రాష్ట్రంలో అతి కొద్దిరోజుల్లో నే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ గెలవడనుంది.సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల వరుసగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పిసిసి చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ పాత్ర అత్యంత కీలకం కానుంది.అన్ని స్థానిక సంస్థల్లో గెలిపే లక్ష్యంగా సీనియర్ బీసీ నేత మహేష్ కుమార్ గౌడ్ పార్టీ అధిష్టానం బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది.

### కార్యకర్తలకు అందుబాటులో ఉంటా

నాపై నమ్మకంతో కీలకమైన టిపిసిసి అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అప్పగించిన ఈ గొప్ప బాధ్యతలను చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేస్తానని పార్టీకి ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి, పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

ఇందురు కు మూడుసార్లు పదవి వివరించింది. తాజాగా పిసిసి పగ్గాలు మహేష్ కుమార్ గౌడ్ కు అప్పగించడంతో,సొంత జిల్లా నిజామాబాద్ తో పాటు అన్ని జిల్లాలలో ఆయన అనుచరులు పార్టీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడిగా నియమితులైన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర మంత్రులు ఎమ్మెల్యేలు పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ

**జనం వెలుగు, నిజామాబాద్, సెప్టెంబర్ 06:** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్) లో శుక్రవారం సాయంత్రం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా కొనసాగుతున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుండడం గొప్ప విషయమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలోనూ ప్రభుత్వపరంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పార్చుకోవాలి

**జనం వెలుగు,** నిజామాబాదు కేంద్రం ఎల్లమ్మ గుట్ట లోగల పీ.ఎం విశ్వకర్మ యోజన శిక్షణ కేంద్రంలో "ఉపాధ్యాయ దినోత్సవాని" పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు తంగేళ్లపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణ కేంద్ర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఉత్తమమైన భవిష్యత్తును తీర్చి దిద్దుకునేందుకు ఒక ఉన్నతమైన లక్ష్యం తో ముందుకు సాగుతే విజయం మనదే అవుతుంది అన్నారు.కేంద్ర ప్రభుత్వం చేతివృత్తుల వారికి ఉచిత శిక్షణలోపాటు, రోజువారి వేతనం, పనిముట్లను అందజేయడం జరుగుతుందని,యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నరసింహ చారి, కృష్ణమూర్తి చారి, కోటేశ్వర్ చారి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫేసర్ ముత్యం సంస్మరణ సభను విజయవంతం చేయండి



**జనం వెలుగు, బాల్కొండ:-** నిజామాబాద్ లోని బసవ గార్డెన్ లో ఆదివారం ప్రొఫేసర్ ముత్యం సంస్మర సభణ విజయివంతం చేయండని ఐఎఫ్ టియు జిల్లా నాయకుడు దాసు కోరాడు. నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ మండలంలో బాచన్ పల్లి గ్రామంలో పుట్టి, ఉన్నత విద్య కోసం హైదరాబాద్ ఉస్మాని యా యూనివర్సిటీకి వెళ్లి విద్యార్థి సంఘం నాయకుడిగా ఆర్ట్స్ కాలేజ్ ప్రెసిడెంట్ గా పనిచేశాడని ఆయన అన్నాడు. ప్రొఫేసర్ ముత్యం అనేక మంది విద్యార్థి నాయకులకు దిక్సూ చిగా నిలిచాడని ఆయన అన్నాడు. సాహిత్య రంగంపై అనేక పరిశోధనలను చేశాడని, మన నిజామాబాద్ జిల్లా సింధు ఎల్లమ్మపై ప్రత్యేక పరిశోధన చేసి గ్రంథాన్ని రచించాడని ఆయన తెలిపాడు. అరుణోదయ వ్యవస్థాపకులు కానూరు వెంకటే శ్వరరావు విప్లవ స్రవంతిపైన ఒక డాక్యుమెంటరీ తీశాడని, చారిత్రక విషయాలపై పరిశోధనలతో పాటు, సామాజిక స్పృహను పెంపొందించాడని ఆయన చెప్పాడు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు కృష్ణ గౌడ్, జేపీ గంగాధర్, భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10 న, ఉమ్మడి బాల్కొండ మండల స్థాయి పోటీలు

**జనం వెలుగు, బాల్కొండ:-** మండల కేంద్రమైన బాల్కొండ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 10 నుండి 12 వరకు ఉమ్మడి బాల్కొండ మండల స్థాయి అంతర పాఠశాలల క్రీడా పోటీలను నిర్వహించనున్నామని బాల్కొండ మండల విద్యాశాఖాధికారి బట్టు రాజేశ్వర్ తెలిపాడు. సెప్టెంబర్ 2 నుండి 4 వరకు నిర్వహించనున్న ఈ పోటీలను భారీగా వర్షాలు కురువడంతో ఈ క్రీడలను వాయిదా వేయడం జరిగిందని ఆయన తెలిపాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాల్కొండ ఎంఎల్ఏ ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవు తుండగా, ప్రముఖ వ్యాపారవేత్త ఏనుగు దయానంద్ రెడ్డి అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపాడు.

జనంవెలుగు
TELTEL/2023/87917


# నిజామాబాద్ రైలు సూపరింటెండెంట్ కు ముంబైకర్ల నివేదిక

**జనం వెలుగు:-** ముంబై తెలంగాణ బహుజన ఫోరం (ఎంటిబిఎఫ్) ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిజామాబాద్ రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ సదాశివ కుర్మా ని కార్యాలయంలో కల్సి నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,"సిఎస్టిఎం కరీంనగర్ ప్రత్యేక రైలు నం (01067/8)" నిలిపివేయబడ్డ సేవాల్ని తిరిగి ప్రారంభించాలి.ఆ ట్రైన్ కు నిజామాబాద్ స్టేషన్ తోపాటు ఆర్మూర్, మోర్తాడ్, మెట్పలి, కోరుట్ల, లింగంపేట్, జగిత్యాల, గంగాధర స్టేషన్లో హాల్ట్ ఏర్పాట్లు చేయాలని కోరారు. దేవగిరి ట్రైన్ సమయాన్ని పాటిస్తూ దాని స్పీడ్ పెంచాలి. ఇదేగాకుండా అజంతా ఎక్స్ప్రెస్ (17063/4) రైళ్లను మన్మాడ్ నుంచి ముంబై వరకు పొడిగించాలి, రాజ్యరాణి ఎక్సప్రెస్ రైలు (నం:17611/2), పన్వెల్ ఎక్సప్రెస్ (నం: 17613/4) లను నాందేడ్ నుంచి నిజామాబాద్ పెద్దపల్లి వరకు పొడగించాలని, ఆనంద్వన్ ఎక్స్ప్రెస్ నం: (22127/8) తిరిగి ప్రారంభించాలని అన్నారు.పైగా ప్రైవేటు బసుల దోపిడి తమ సామాన్యులను చావుదెబ్బ కొడుతున్నాయని ఆవేదన వ్యక్తపర్చారు. ఈ విషయం సంబంధిత పై అధికారులకు, రైల్వే మినిస్టర్, ఆఫీసర్లకు అందజేస్తామని సదాశివ ఈ సందర్భంగా హామీచ్చారని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంటిబిఎఫ్ కోఆర్డినేటర్ బద్ది హేమంత్ కుమార్, కన్వీనర్లు పాలెపు నర్సయ్య మహారాజ్, మందరాజు మహారాజ్, ఎస్సీ ఎస్టీ టీచర్ యూనియన్ నేత హెడ్ మాస్టర్ ఎన్.సుశీల్ కుమార్, టీచర్ తాళ్ళ విద్యాసాగర్, తలారి బాబు, ఎడ్ల రాజాగంగారాం, జర్నలిస్టు అంగులి మాలజీ, మూల్ నివాసి మాలజీ తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యులర్ వీసి స్టాఫ్ కావాలంటూ ట్రిబుల్ ఐటీ బాసర విద్యార్థుల నిరసనలు







**రెండవ రోజు కొనసాగుతున్న శాంతియుత నిరసనలు..**

**రెగ్యులర్ వీసి, రిజిస్టర్, డైరెక్టర్, స్టాప్ లేక ఫెలైతున్న విద్యార్థులు!**

**సీఎం రేవంత్ రెడ్డి మాపై దయ చూపాలంటూ వేడుకోలు!**

**జనం వెలుగు, నిర్మల్:-** గత కొన్నేళ్లుగా విద్య, వైద్యం ప్రజలకు అందక ఆవేదనకు గురివుతున్నారు. ఇంత టెక్నాలజీ ఉన్నటువంటి ఈ భారత దేశ సమాజంలో బంగారు తెలంగాణ రాష్ట్రంలో చదువు కోసం.. తిండి కోసం.. అధ్యాపకుల కోసం అడుక్కోవలసిన పరిస్థితి నిర్మల్ జిల్లా ముదోల్ నియోజక వర్గం బాసర సరస్వతి అమ్మవారి ట్రిబుల్ ఐటీ యూనివర్శిటీలో నెలకొంది. వివరాల్లోకి వెళితే.. గత కొన్ని సంవత్సరాల క్రితం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేద గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ విద్యార్థినీ విద్యార్థుల కోసం ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ట్రిబుల్ ఐటీ బాసర యూనివర్శిటీని స్థాపించారు. ఆయన ఉన్నన్ని రోజులు కొన్ని సంవత్సరాలపాటు దేశంలోనే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా విద్యార్థినీ విద్యార్థులు తయారయ్యారు. కానీ పోయిన టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 10 సంవత్సరాలు విద్యార్థినీ, విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యంగా ఇంటర్ ప్రథమ ద్వితీయ విద్యార్థినీ విద్యార్థుల నివాసం కోసం 15 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన రేకుల షెడ్లు అతి ప్రమాదకరంగా విద్యార్థుల ఆవాసం ఉండేవని, అప్పటి పేరెంట్స్ కమిటీ పోరాటాల మేరకు అక్కడి నుండి విద్యార్థులను పక్కా బిల్డింగ్ లోకి మార్చడం జరిగిందని, అన్నం, కూరల్లో బల్లులు, పురుగులు, కప్పలు వచ్చిన విషయం ఈ విదితమే.చదువుకోవడానికి ఆరకోర వసతులు, రెగ్యులర్ వైస్ ఛాన్స్ లార్,డైరెక్టర్ గాని రిజిస్టర్ గాని ఉండరు,రెగ్యులర్ ప్రొఫెసర్స్ లేరు మరి చదువుకునేది ఎలా అంటే దాదాపు 9 వేల మంది విద్యార్థిని విద్యార్థులకు కేవలం 9 మంది కూడా రెగ్యులర్ స్టాప్ లేక సుమారుగా 200 నుంచి 300 మంది ప్రైవేట్ అధ్యాపకులతో తో గత కొన్ని సంవత్సరాలుగా యూనివర్సిటీని నడిపించుకుంటూ ముందుకు తీసుకెళ్తున్నారు. దాని ఫలితంగా పిల్లలు క్వాలిఫైడ్ స్టాప్ లేక ఎన్నో సబ్జెక్ట్స్ ఫెయిలవుతూ,అతి కష్టంగా యూట్యూబ్లో లెసన్స్ వింటూ అతి కష్టం మీద పిల్లలు చదువును కష్టకాలంగా ముందుకు కొనసాగిస్తున్నారు. 2023 సంవత్సరంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో వారం రోజులపాటు విద్యార్థిని విద్యార్థులు ఎండనక వాననక శాంతియుత నిరసనలు చేసి యావత్ ప్రపంచం వారెవా అనేటట్లు శాంతియుత నిరసనలు చేశారు. అప్పుడు ఉన్నటువంటి మంత్రులు వెళ్లి మూడు నెలల్లో మీకు అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, అసెంబ్లీలో వదంతులు చెప్పి, కాల యపాలన చేశారు. చివరికి ఆ ప్రభుత్వం పోయి మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చింది, సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆరోజు ప్రతిపక్ష నేతగా ఉన్నటువంటి ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి ఆరోజు ఎడ్ల బండి మీద విద్యార్థిని విద్యార్థులను కలిసి, అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యి తొమ్మిది నెలలు గావస్తున్న ఎందుకు రెగ్యులర్ వీసి, రిజిస్టర్ , డైరెక్టర్,స్టాప్ ఏర్పాటు చేయలేకపోతున్నారని పిల్లలు ,తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఎస్ జి సి) స్టూడెంట్ గవర్నింగ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా సాయంత్రం గంటపాటు శాంతియుత నిరసనలు తెలియజేస్తూ.. వియ్ వాంట్ జస్టిస్.. వి వాంట్ రెగ్యులర్ వీసి అండ్ స్టాఫ్ అంటూ నినాదాలు చేసుకుంటూ యూనివర్సిటీ చుట్టూ తిరుగుతున్నారు. అయినప్పటికీ ఆ విద్యార్థిని విద్యార్థుల ఘోస ఈ ప్రభుత్వ ఉద్యోగులకు గాని ప్రభుత్వానికి గాని పట్టడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి మండలి,నిర్మల్ జిల్లా కలెక్టర్, డి ఈ ఓ, స్థానిక ఎమ్మెల్యే తదితరులు పట్టించుకొని, మా జీవితాలను బాగుపరచాలని మాకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్, రిజిస్టర్, డైరెక్టర్, అధ్యాపకులను వెంటనే ఏర్పాటు చేయాలని పిల్లలు కోరుతున్నారు. లేనిపక్షంలో మళ్లీ 24 గంటల ఆమరణ నిరాహార దీక్షలకు దిగుతామని (ఎస్ జి సి) స్టూడెంట్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ప్రభుత్వన్ని హెచ్చరించారు.

# ఇక కళ్లద్దాలు అక్కర్లేదు.. ఈ చుక్కలతో చత్వారం మాయం..

**15నిమిషాల్లోనే ప్రభావం.. అత్యంత చవగ్గా అందుబాటులోకి!**

**అభివృద్ధి చేసిన ముంబై సంస్థ ఎంటోడ్ ఫార్మాస్యూటికల్స్**

**'ప్రెసు' ఐడ్రాప్స్ పేరుతో అందుబాటులోకి..**

**ప్రపంచవ్యాప్తంగా 180 కోట్ల మందికి ఇది శుభవార్తే కంటి చుక్కలు వేసుకున్న 15 నిమిషాల్లోనే ప్రభావం**

**కేవలం రూ.350కే అందుబాటులోకి**

**జనం వెలుగు:-** రీడింగ్ గ్లాసులకు ఇక చెల్లుచీటి చెప్పేయండి. సరికొత్త ఐడ్రాప్స్ త్వరలోనే మార్కెట్లో అందుబాటులోకి రానున్నాయి. ఇండియన్ డ్రగ్ రెగ్యులేటరీ ఏజెన్సీ దీనికి కేవలం రూ.350కే అందుబాటులోకి అనుమతులు మంజూరు చేసింది.ముంబైకి చెందిన ఎంటోడ్ ఫార్మాస్యూటికల్స్ ప్రిస్బియోపియా (దృష్టిదోషం) చికిత్స కోసం 'ప్రెసు' ఐడ్రాప్స్ను అభివృద్ధి చేసింది. ప్రిస్బియోపియాతో ప్రపంచవ్యాప్తంగా 109 కోట్ల నుంచి 180 బిలియన్ల మంది ప్రజలు బాధపడుతున్నారు. అటువంటి వారికి ఈ డ్రాప్స్ ఎంతగానో మేలుచేయనున్నాయి.ఇది వయసుతో పాటు వచ్చే సమస్య. సాధారణంగా 40 ఏళ్ల వయసులో మొదలవుతుంది. 60 ఏళ్లు వచ్చే సరికి సమస్య మరింత తీవ్రమవుతుంది. ఈ సమస్య ఉన్నవారికి దగ్గరి వస్తువులు సరిగా కనిపించవు.





# సంబరాలు జరుపుకున్నా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**జనం వెలుగు, నందిపేట్:-** నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఆర్మూర్ అసెంబ్లీ ఇంచార్జ్ వినయ్ ఆదేశాల మేరకు బొమ్మ మహేష్ గౌడ్ ని పి సి సి చీఫ్ గా నియమించినందున మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ మాట్లాడుతూ,విద్యార్థి నాయకుడిగా సామాన్య కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదగడం గొప్ప విషయం మని అన్నారు. ఈ పదవిలో నియమించినందుకు, మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ జిల్లా ముద్దు బిడ్డ బీసీ నాయకుడు తెలంగాణ పీసీసీ రథసారథి కావడం చాలా సంతోషంగా ఉందని, ఒక సామాన్య కార్యకర్త క్రమశిక్షణ, ఓపిక, పట్టుదల ఉన్న నాయకుడు మహేష్ గౌడ్ కి నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ తరుపున హార్థిక శుభాకాంక్షలు తెలుపటం జరిగింది. ఈకార్యక్రమంలో ఇసూబ్, దమ్మాయి శ్రీను, సాయికృష్ణ రెడ్డి, మజరోద్దీన్, వైఎస్ గంగాధర్(డీసీసీ సెక్రటరీ ), మాన్పూర్ భూమేష్, కొత్తూరు రాజేశ్వర్, మేరా శ్రీను, సెలందర్ లింగం జమీల్, తమ్మాళ్ల దేవేందర్,ప్రభుదాస్, సాకలి గంగాధర్, అక్బర్, అమీర్, ఇర్ఫాన్, నవాబ్,భీమ్ సింగ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

**జనం వెలుగు, నిజామాబాద్:-** నిజామాబాద్, జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును కొనసాగిస్తుండడాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు : కలెక్టర్

**జనం వెలుగు, నిజామాబాద్, సెప్టెంబర్ 06:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించే ఆది దేవుడైన గణేష్ చతుర్థి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగ ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నింపాలని, గణనాథుడి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆశాభావం వెలిబుచ్చారు. పర్యావరణానికి హాని కలుగని విధంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తి శ్రద్ధలతో పూజించాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.



## కలెక్టర్ ను కలిసిన బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు





**జనం వెలుగు, నిజామాబాద్, సెప్టెంబర్ 07:** బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లుగా నియామకమైన ఐ.ఏ.ఎస్ అధికారులు వికాస్ మహతో, కిరణ్మయి కొప్పిశెట్టి గురువారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేలు అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ వారికి అభినందనలు తెలియజేశారు.

## మట్టి గణపతులే పర్యావరణానికి రక్షణ

**జనం వెలుగు, నందిపేట్:-** నందిపేట్ పాతూర్ శ్రీ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో శనివారం మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని వివిధ రసాయన, కలర్స్ లతో తయారుచేసిన వినాయక విగ్రహాలను వాడకుండా, పర్యావరణానికి రక్షణగా ఉండటం మన అందరి బాధ్యతఅని మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హరిబాబు యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు మేము సైతం

### తెలుగు జర్నలిస్టుల సంక్షేమసంగం

గత రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్నిఅతలా కుతలం చేసిన అతి పెద్ద వరదల్లో విజయవాడ వరద కూడా వచ్చి చేరింది.లక్షల మంది ప్రజలను ప్రభావితం చేశాయి.మనిషి ప్రకృతి ముందు ఎంత అల్పుడో మొన్న కేరళలోని వాయనాడ్ బీభాత్సవం తెలియజేస్తే లేటెస్ట్ గా బెజవాడ వరదలు మరోసారి కన్నెర్రాశాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో నిస్సహాయులకు మరిన్ని సేవలు అందించే లక్ష్యంతో,తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత ముడు రోజులుగా,వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించారు.అక్కడ బాధితులు సహాయం కోసం ఎదిరి చూస్తున్నారు. అటు జర్నలిస్ట్ ల కైనా ఇటు సామాన్య ప్రజలకైనా ఆపద వచ్చిందంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో ముందుండే యూనియన్ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంగం.. వరదల్లో చిక్కుకున్న బాధితులకు 5000వేల పులిహార ప్యాకెట్లు, మంచి నీళ్ళ బాటిల్స్, బిస్కెట్స్ పంపిణీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా వరద నీటితో అంటురోగాలు, వ్యాధులు ప్రబలకుండా.. బాధితులకు హెూమియోపతి రోగనిరోధక శక్తి బిళ్ళలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు జర్నలిస్టులందరికి కృతజ్ఞతలు తెలిపారు.





